THE LARGEST CIRCULATED URDU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక చందాలు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
నిడివాపి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

గోలకొండ పత్రిక

Estd. 1926 101465 Regd. No. H 92

సంపుటి: 19 సంచిక: 80 ** హైదరాబాదు, సోమవారం 28-3-1966 ** 4 పేజీలు 7 పైసలు

అమ్మబడును

అన్ని సౌకర్యములుగల ఒక బంగళా మొత్తము స్థలము 400 చ॥గజ॥ బోయిగూడ మార్కెట్ ఎదుట సిమెంట్ రోడ్డుపై కలదు. వెల సుమారు రూ॥ 45 000 బేరర్ల చవరము లేదు. ఆసక్తిగలవారు సంప్రదించవచ్చును.

ఎడ్రెస్ ఆలీ ఖాన్

ఇంటి నెం. 8-6-207,
హిమాయత్‌నగర్, హైదరాబాదు.
సందర్శించవలసిన వైనము: ఉ॥ 8 నుండి 10గం. సా॥ 6 నుండి 8 గం.

తెలుగుకు అధికార భాష హోదా

శాసనసభచే బిల్లుఆమోదం

ఉర్దూ- ఇతర అల్పసంఖ్యాక భాషలకు తగు రక్షణలు

హైదరాబాద్, మార్చి 27

తెలుగును అధికార భాషగా నిర్దేశించిన అధికార భాషా బిల్లును నేడు శాసనసభ ఆమోదించింది.

ఏయే అధికార వ్యవహారాలకు, ఏయే తేదీల నుండి తెలుగును అధికార భాషగా వాడాలో, ఆ విషయాలనూ, అంశాన్ని సూచిస్తూ ఆదేశాలివ్వగల అధికారాన్ని ఈ బిల్లు ప్రభుత్వానికి ఇస్తున్నది. అవసరమైనంత కాలం ఇంగ్లీషును అధికార భాషగా వాడటానికి కూడా ఇది అవకాశమిస్తున్నది.

ఈ బిల్లు చట్టమయి అమలులోకి వచ్చిన ఐదు సంవత్సరాల తర్వాత, తెలుగు ప్రమాణములో అధికార భాషగా కొనసాగుతున్నదీ అంచనా వేయుటకు ఒక ప్రత్యేక కమిటీ నియమిస్తారు. తెలుగుభాషా వినియోగ ప్రమాణాన్నిబట్టి, ఇంగ్లీషుభాషా వినియోగాన్ని తగ్గించుటకు తగు సూచనలను ఈ కమిటీ చేస్తుంది.

ఉర్దు సంతతి మైనారిటివర్గాల భాషలు, ఏయే అధికార వ్యవహారాలలో, ఏయే ప్రాంతాలల్లో, యెంత కాలం వినియోగించుకున్నదీ నిర్దేశించి అధికారాన్ని బిల్లు ప్రభుత్వానికి ఇస్తుంది.

బిల్లును ప్రవేశపెట్టి పొయాంకి వంటి అన్నవి సూచనను సభ తిరస్కరించింది.

బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని తెలుగు కళాశాలలో సభలో అన్ని విద్యాలయాలలో బోధనా భాషగా వినియోగించాలన్న సూచనలు కూడా నిరాకరించబడినాయి.

తెలుగు అధికార భాషగా ఉండాలన్న అంశము పై ఎవరూ వ్యతిరేకించి పొయాన్ని ప్రతిపాదించలేదు. కాని ఉర్దూవంటి మైనారిటీ వర్గాల భాషల ఉపయోగంపై ఆందోళన వ్యక్తమైంది.

ఉర్దు సంప్రదాయ భాష. మైనారిటి భాషలన్నిటి పరిరక్షణకు బిల్లులో చేర్చాలన్న ప్రతిపాదనలు ప్రవేశపెట్టబడలేదు.

తెలుగు తప్ప, మిగిలిన భాషలను అధికార భాషలుగా వాడడం అనేది రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉన్నదని, ఇది రాజ్యాంగ విరుద్ధమని శ్రీ రామచంద్రరావు తేల్చి పారేశారు. శ్రీ వేదమూర్తి, రామచంద్రరావు వాదించారు. రాష్ట్రములో ఒకటికన్నా మించి అధికారభాషలుగా వాడాలన్న నిర్ణయం చేయగల అధికారం రాష్ట్రపరిధిలోనే ఉన్నదని వీరన్నారు. ఈ అభ్యంతరాలను డిప్యూటీ స్పీకరు తోసివేశారు.

బిల్లుపై చర్చకు ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి సమాధానమిస్తూ బిల్లులో ఉన్నదాని ఇతర అల్పసంఖ్యాక భాషలకు రక్షణ ఇవ్వబడినదా తెలుగు ఒక్కటే రాష్ట్ర అధికార భాషగా ఉండగలదని సందేహాలేదన్నారు. అల్పసంఖ్యాక భాషలలో ఉర్దూను ప్రత్యేకంగా పేర్కొనవలసిన గల కారణాలు వివరించారు. ఇతర అల్పసంఖ్యాక భాషలకు గూడా అట్టి రక్షణే ఉండగలదన్నారు. ముంబాయి రాష్ట్రములో దాదాపు 50 లక్షలు తొంబాయిలో అరు, ఏడులక్షల మంది పూనాలో 1.5 లక్షల మంది తెలుగువారున్నారు. ఆ రాష్ట్రప్రభుత్వాలు తెలుగువారికి విద్యాపరమైన భాషా సౌకర్యాలనుబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ రాష్ట్రములోని అల్పసంఖ్యాకుల పట్ల వ్యవహరించాలి. ఇక్కడి అల్పసంఖ్యాకుల పూర్తి విశ్వాసాన్ని చూరగొనడానికి ప్రయత్నించగలదు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య బిల్లును శాసనసభ ఆమోదించడాన్ని చరిత్రాత్మక సంఘటనగా వర్ణించారు. అల్పసంఖ్యాక భాషలకు రక్షణ తుండ పలికినదేని తెలుగే రాష్ట్ర అధికార భాషగా ఉండాలని కోరారు.

శ్రీ కొన్నేటి విశ్వనాథం బిల్లును ఆహ్వానించారు.

కాట్టం శ్రీరామమూర్తి, పిల్లలమర్రి శేషాచార్యులు, టి. కె. ఆర్. శర్మ, శ్రీకృష్ణ బిల్లుపై మాట్లాడారు.

కాంగ్రెసువాదులు, గ్రూపుల తగాదాలు

పరిష్కారానికి కాంగ్రెసు అధ్యక్షునిచే ప్యానల్ ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 27

కాంగ్రెస్ సంస్థలోని వ్యక్తులు మరియు ముఖ్యాంశ తగాదాలు విచారించి పరిష్కరించుటకై కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని కొందరు సభ్యులతో నొక ఉపసంఘాన్ని వేశారు. ఈ ప్యానల్‌లో ముఖ్యాధికారులయిన ఎస్. కె. పాటిల్, కె. కె. శర్మ, ఎస్ నిజలింగప్ప, ఫఖరుద్దీన్ అలీ అహ్మద్, అతుల్ ఘోష్ కలరు. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీలోనుండు తీవ్రమైన వివాదాల పరిష్కారానికయి కామరాజ్ తోడ్పడు కొన్నింటిని పర్యాటక చేసే అవకాశం ఉన్నది.

కె. సి. కాలువక్రింద రెండవపంటకు నీరు

అదనంగా 500క్యూసెక్కుల సరఫరాకు ఏర్పాట్లు

హైదరాబాదు, మార్చి 27

కె. సి. కాలువక్రింద రెండవ పంటకు నీరు ఇవ్వడానికి తుంగభద్ర దిగువ రాయర్ నుండి మరో 500 క్యూసెక్కుల నీరు తీసుకొనడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని రాష్ట్రమంత్రి వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. నుబ్బారెడ్డి నేడు రైతులకు తెలియజేశారు. ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొనకుండా రెండవపంట వేసిన రైతులు శిక్షింపబడుతారని గూడా హెచ్చరించారు.

రాష్ట్ర శాసనసభలో ఏ జాలిరెడ్డి చేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ రెండవపంటకు ఈ కాలువ క్రింద 24 గంటల ఎకరాలకు సాధారణంగా ప్రతిరోజు నీరు ఇస్తుండగా ఇప్పుడు దాదాపు 50 వేల ఎకరాలలో రెండవపంట వేయడానికి ప్రయత్నం జరుగుతున్నదన్నారు.

ప్లానుప్రకారమే బస్తరు మహారాజీపాలకునిహత్య

సంఘటనలపై దర్యాప్తు జరిపించాలనీ, రాష్ట్రపతి కలుగ చేసుకోవాలని ప్రతిపక్షాల సూచన

రాయపూరు, మార్చి 27

నిన్న మరణించిన బస్తరు మాజీ పాలకుడు ప్రవీరచంద్ర భాంజదేవు వారి భవనములో మరణించిన మరి కొందరికూ నిన్న అంత్యక్రియలు జరిగాయి

అంత్యక్రియలకుముందు శవపరీక్ష జరిగింది.

ఆగదల్వూరులో మొన్న జరిగిన సంఘర్షణలో మొత్తం 18మంది చనిపోయారని రాయపూరు డివిజన్ కమిషనరు శ్రీ వీర్ భద్రసింగ్ ప్రకటించారు తనిపోయిన వారిలో ఒక పోలీసు కానిస్టేబుల్ కూడావున్నాడు.

ఆగదల్వూరు నుండి అందిన సమాచారాన్నిబట్టి శ్రీ ప్రవీరచంద్ర భాంజదేవు పోలీసుల కాల్పులవల్ల తనిపోయినట్టు తెలుస్తున్నది.

ప్రతిపక్షాల విమర్శలు

ఇక్కడ వ్యవహారాలలో రాష్ట్రపరిపాలనలో లోపము కలిగించుటలోనూ మధ్యప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షులు డా॥ పారీలాంబారే ప్రకటించారు.

బస్తరుజిల్లాలో ప్రభుత్వం కొర్తన్య కాండకు దిగిందనీ, ప్రస్తుత రాష్ట్రమంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి కూడా కొండడానికి ప్రజల తీరూరికి ఎట్టగ్యారంటీలేదనీ వీరు ప్రకటనలో వివరించారు.

మరణించిన శ్రీ భాంజదేవు, ప్రభుత్వం నిర్బంధించిన తెలిసిన వసూలు చేయడమే వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తున్నారని పరిశీలకుల నిధారణకు తమ పార్టీ కార్యకర్తలు పంపుతున్నామని వీరన్నారు.

బస్తరు సంఘటనకు కారణమైన మధ్యప్రదేశ్ మంత్రివర్గాన్ని వెంటనే తొలగించాలని చిట్టిపాగారు ప్రాంతీయ సంయుక్త సోషలిస్టుపార్టీ ఉమ్యూనిస్టుపార్టీ ఒక సంయుక్త ప్రకటనను చేశాయి కల్పలపయి వాయ విచారణ జరిపించాలని కూడా వీరి ప్రకటనలో కోరారు.

ప్లాను ప్రకారమే బస్తరు మాజీ పాలకుని తరిమివేసట్లు వీరి ప్రకటనలో ఆరోపించారు.

అనంతరం ప్రాంతీయ ఉద్యమము ప్రభుత్వంపయి విశ్వాసరాహిత్యతీర్మానాన్ని ప్రతిపాదించి, దానిని తొలగించాలని శాసన సభ్యులకు విజ్ఞప్తి చేసింది.

---

60 మంది శాసన సభ్యుల నిర్ణయం

ఎస్. జి. ఓ. ల పట్ల పాసుకూలంగా నేడుఅసెంబ్లీకి హాజరుకాకుండుటకు

హైదరాబాదు, మార్చి 27

రాష్ట్ర శాసన సభలోని అన్ని ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు దాదాపు 60 మంది ఎస్. జి. ఓ. ల డిమాండ్లపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా నేడిక్కడ శాసన సభ సమావేశానికి హాజరు కాకుండా ఉండటానికి నిర్ణయించారు. ఈ విధంగా నిర్ణయించిన ప్రతిపక్ష సభ్యులలో కమ్యూనిస్టులు స్వతంత్రపార్టీ నేషనల్ కాంగ్రెసు కూటములు శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య, ఎస్-ఎస్-పి- సభ్యుడు టి-కె-ఆర్-శర్మ కలరు.

కొత్త సమూనా యంత్రాల కనిపెట్టిన వారికి బహుమతులు

రు. 5 వందలు మొదలుకొని 5 వేల వరకు 13 బహుమతులు

కటక

న్యూఢిల్లీ, మార్చి 27

కొత్త యంత్రముల సమూనాలు కనుగొన్న వారికి రు.5 వందల నుండి రు.5 వేల బహుమతులను ప్రదానం చేసే ఇన్వెన్షన్ ప్రమోషన్ బోర్డు కటకలో ఏర్పాటు చేసింది.

పేటెంటుల పరిశీలనకయి ఉపయోగపడు ప్రైస్ డ్రు ప్రొసెసింగ్ కెమికల్ కయారుచేసిన డా॥ హర్షవర్ధన్ ఢిల్లీకి రు- 5 వేల నగదు బహుమతి లభించింది. వీరి విత్తనాలనుచల్లి వానిపయి ఎరువులనుకలిపే యంత్రాన్ని రూపొందించిన అలహాబాదు నివాసి ఇమ్రెయాజ్ అహ్మదుకు రు- 2 వేలు క్యాష్ రెవరడ్ కార్డును బహూకరించిన పి-జి- ఇనేకు కలిపి రు-2వేలబహుమతి లభించింది-

---

ప్రత్యేక తపాలాబిళ్ల

సుప్రసిద్ధ తమిళ మహాకవి కంబర్ స్మృత్యర్థం

న్యూఢిల్లీ, మార్చి 27

9వ శతాబ్దానికి చెందిన సుప్రసిద్ధ తమిళకవి "కంబర్" జ్ఞాపకార్థం, తపాలాశాఖ, పర్చేసు రేటు 15 పైసల తపాలా బిళ్ళలు జారీచేస్తుంది. ఈ ప్రత్యేక తపాలా బిళ్ళల ప్రకటనమహోత్సవ చిత్రం ముద్రించారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ముఖ్యమైన తపాలా కార్యాలయాలు, తపాలాబిళ్ళల విక్రయ కేంద్రాలు అన్నింటిలో మొదటిరోజు కవర్లు అమ్ముతారు. అరోజున ప్రత్యేక ముద్రలు వెయ్యడానికి 19 తపాలా బిళ్ళల విక్రయకేంద్రాలలో మూతపడే ఏర్పాట్లు జరిగాయి.

ఎస్.జి.ఓ.లసమ్మెవిరమణ

ఏప్రిల్ 1నుండికరువు భత్యం హెచ్చింపునకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, మార్చి 28

ఎస్. జి. ఓ.లు ఉపాధ్యాయులు నాల్గవ తరగతి ప్రభుత్వోద్యోగులు నేడు తలపెట్టిన పని మానివేత కార్యక్రమాన్ని విరమించుకొనుటకు నిర్ణయించుకున్నారు. మూడు గంటలపేపు ప్రభుత్వంతో సాగిన సంప్రదింపులందు ఎస్.జి. ఓ.ల కరువుభత్యం హెచ్చింపు సమస్యపై పరిష్కారం సాధ్యమైంది. ప్రభుత్వం తీరులోను నెలవునెగంగా ప్రకటించింది. 1966 ఏప్రిల్ మొదటి తేదీనుండి అమలగునట్టి విధంగా కరువుభత్యాన్ని హెచ్చించుటకు నిర్ణయించింది

రు. 89 వరకు వేతనము పొందే వారికి రు. 7.

రు. 91 నుండి 149 వరకు వేతనం పొందే వారికి రు. 18.

రు. 150 నుండి రు. 209 వరకు వేతనం కలవారికి రు. 16.

రు. 210 నుండి రు. 220 వేతనం కల వారికి రు. 20

రు 221 నుండి 399 వేతనము కల వారికి రు. 25.

రు- 400 నుండి రు- 600 వేతనం కల వారికి రు-30.

రు-601 నుండి రు- పెయ్యి వేతనం కల వారికి రు-40.

ప్రభుత్వోద్యోగులకు సవరించిన కరువు అలవెన్సు 1 మార్చి 1966 నుండి రు- 5 తొలగిస్తున్నారు.

ముఖ్యమంత్రితో జరిపిన సంప్రదింపులందు ఉద్యోగుల పక్షాన శ్రీ ఎ. శ్రీరాములు, బి. వి. రాఘువాచారి, రసూలు, భగవయ్య ముత్తారెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

....

తారాసింగ్, మరోఇద్దరు అకాలీనాయకుల విడుదల

హిస్సార్, మార్చి 27

ఇక్కడి జిల్లా జైలులో నిర్బంధములో ఉంచబడిన అకాలీ నాయకులు మాస్టర్ తారాసింగ్ భాయి భూపేందర్ సింగ్ సర్దార్ అజ్జా సింగ్ నేడు విడుదల చేయబడినారు ఇటీవల పంజాబీ సూబా సమస్యపయి జరుగుతున్న ఆందోళన ఘర్షణల సందర్భంగా వీరు డిఫెన్స్ ఆఫ్ ఇండియా నిబంధనల అనుసరించి నిర్బంధింపబడినారు. వీరివిడుదలకు విన్న పంజాబ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

....

తూర్పుపాకిస్తాన్‌కు వెళ్లిన మిజో తిరుగుబాటుదార్లు

తిరిగిఅస్సాంలో ప్రవేశించే ప్రమాదం

షిల్లాంగ్, మార్చి 27

తూర్పుపాకిస్తాన్ నుండి వచ్చేయాంది శిక్షణ మిజోలో అస్సాంలో పెద్ద పెట్టున మిజో తిరుగుబాటుదారులు ప్రవేశించనున్నారను వార్తలు అందినదరిమిలా అస్సాం తూర్పుపాకిస్తాన్ సరిహద్దుల్లో భారీఏర్పాటు చేశారు.

మిజోజిల్లానుండి తిరుగుబాటుదార్ల ప్రవేశానికి భారత రక్షణ దళాలు ఉపక్రమించగా ఈ నెల ప్రారంభంలో వారంతా తూర్పు పాకిస్తాన్‌కు పారిపోయారు. ఇప్పుడు తూర్పు పాకిస్తానీలు వారినిమూడగొట్టి తిరిగి అస్సాంలోకి పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. భారీ ఆయుధాలు కొండల పరిధిలోనుండి వీరు భారత భూభాగంలో ప్రవేశించే అవకాశాలు వున్నాయి.

ఇండియా- పోలెండుల మధ్య రెండు ఒప్పందాలు

శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనల అభివృద్ధి లక్ష్యం

న్యూఢిల్లీ, మార్చి 27

ఇండియా, పోలెండు దేశాలు ఈనెల 18న ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

ఈ ఒప్పందాల ప్రకారం ఉభయ దేశాలూ శాస్త్రసాంకేతికతలను పరస్పరం పంచి శాస్త్రీయ ప్రగతి సహకారం పెరుగుతాయి. ఉభయదేశాలూ అభివృద్ధిగల పారిశ్రామిక రంగాల్లో పరిశోధనలు కూడా సాగించబడుతాయి.

ఒప్పందాలమీద సి. ఐ. ఎస్ ఆర్. డైరెక్టర్ జనరల్ డా॥ భటనాగర్, పోలెండ్ రాయబారి పి. ఎస్. కాక్ సంతకాలు చేశారు.

పాకిస్తాన్‌లోని జమియత్ ఇ-ఇస్లామ్ భారత్ విరుద్ధ చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 27 (యు. పి. యస్).

కాశ్మీరులో ఒప్పందం కారణంగా పాకిస్తానీయుల భారతదేశంపై వ్యక్తపడుతున్న వ్యతిరేకతను తుంచివేయటానికాను, పాకిస్తాన్ లోని జమియత్ ఇ-ఇస్లామ్ భారత్‌పై విష ప్రచారాలకు పూనుకొంది. గత ఆగస్టులో జరిగిన సాయుధ పోరాటాలలో, భారతసేనలు పాకిస్తాన్ ప్రజలపై అమానుష కృత్యాలు జరిపారంటూ పాకిస్తాన్ ప్రజల రక్తాన్ని రెచ్చగొట్టే కథల్ని, రచనల్ని పుస్తక రూపంలో ప్రచురించటానికి పూనుకున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది-

కాశ్మీరులో ఒప్పందాన్ని తీవ్రముగా విమర్శిస్తూ ఉపన్యాసం అయూబ్ ప్రభుత్వాన్ని ఇదివరలో నవాబు చేసిది-

---

సీతారాంబాగ్‌లో మున్సిపల్ కమిషనర్ తనిఖీ

(మా విలేకరి)

హైదరాబాద్, మార్చి 27

మున్సిపల్ కమీషనర్ శ్రీ అజిత్ సింగ్ అనాదిగా ఆరోగ్య వాతావరణంలో వున్న సీతారాంబాగు కేవాలయ ప్రాంతాన్ని తనిఖీచేశారు పరిశీలించారు. తమకోసే ఏర్పాటు చేయబడిన విధి దీపాన్ని దేవాలయాధికారులు తొలగించుటమన్నట్టుగా తొలగించమని స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం స్థానికుల సంఘమువారు, తమ కోరికల్ని ఒక మెమొరాండంరూపములో కమీషనరుకు ఇచ్చివారు

ఎస్. జి. ఓ. ల నాయకుని అపీలు

హైదరాబాద్, మార్చి 27

క్రమశిక్షణతో ఎట్టి ఉద్యోగాలకు లోనుగాకుండా రేపు పనిమానివేత దినాన్ని విజయవంతంగా నిర్వహించాలని జాయింటు కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ కన్వీనరు శ్రీ ఎ- శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. శ్రీ బి. వి. రాఘువాచారి ఎం.ఎల్.సి. ఇదే మాదిరి విజ్ఞప్తిచేస్తూ ఎస్.జి.ఓ.లు ఉపాధ్యాయులు, నాల్గవతరగతి ఉద్యోగులు తమ ఆగ్రహము ప్రదర్శించాలన్నారు-

పంజాబీ సుబా తర్వాత విదర్భ, సౌరాష్ట్ర రాష్ట్రాలు?

న్యూఢిల్లీ, మార్చి 27

పంజాబీ సుబా అవతరణను పురస్కరించుకొని భాషా, చరిత్ర సంస్కృతి సాంప్రదాయాల ప్రాతిపదికపయి దేశములో ప్రత్యేక రాష్ట్రాలను నెలకొల్పాలనే వివాదాలు మిన్నుముట్టుతాయని మూడ్రిల్లి వర్గాలవారు భావిస్తున్నారు.

విదర్భ రాష్ట్రాన్ని నెలకొల్పవలసిందని విదర్భ మండల ప్రజలు కోరుతున్నారు. వీరు నాగ్పూర్ కేంద్రంగా ప్రత్యేక రాష్ట్రంకోసం ఆందోళన జరపాలని ప్రత్యేకమయిన ఉద్యమాన్ని ప్రారంభించాలని నిశ్చయించారు. అలాగే గుజరాత్ నుండి విడిపోయి ప్రత్యేక రాష్ట్రాన్ని పొందటానికి సౌరాష్ట్రులు ప్రజలు గూడా ఆందోళన జరపటానికి నిశ్చయించారు.

(యు. పి. యస్)

మానవ జీవితంలో నాటక కళ ప్రాధాన్యం

విశ్వనాటక కళాభివృద్ధి దినోత్సవ సందర్భముగా కేంద్రమంత్రి శ్రీ చవ్హాన్ సందేశం

న్యూఢిల్లీ, మార్చి 27

నేడు దేశవ్యాప్తంగా జరుగనున్న విశ్వనాటక కళాభివృద్ధి దినోత్సవము సందర్భముగా కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ఢిల్లీనాటక సంస్థకు సందేశము ఒకటి పంపారు. మానవ జీవితములో నాటక కళకు మరింత ప్రాధాన్యము కల్పించవలసిన దేశములో అగ్రి ప్రాంతాలలో విద్యాసంస్థలలోను, కళాశాలలలోనాటక కళ పరిపోషణకు మరింత కృషి జరగాలని కేంద్రమంత్రి తమ సందేశములో కోరారు.

విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

వసతి సౌకర్యంగల పాఠశాలలలో చదువుకొనేందుకు

న్యూఢిల్లీ, మార్చి 27

వసతి సౌకర్యంగల పాఠశాలలలో చదువుకొనదానికాను వసతిసౌకర్యంలేని విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్పుల నిమిత్తం దరఖాస్తులు పంపవలసిందిగా కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కోరడం జరిగింది.

ఇతర వివరాలకోసం దరఖాస్తు ఫారాలు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరుకు వారి కెప్పుడూ రాయవలసి వుంటుంది. 1967మార్చి 1వ తేదీనాటికి 9నుండి 12సంవత్సరాల వయస్సుగల విద్యార్థులు మాత్రమే ఇందునిమిత్తం దరఖాస్తు పెట్టుకోవాలి. 1966మే 31వ తేదీలోగా ఈదరఖాస్తులు పంపుకోవాలి.

నిజామాబాద్‌లో బీడి కార్మికులసమ్మెవిరమణ

నిజామాబాద్, మార్చి 27

గత 26దినాలనుండి నిజామాబాద్ జిల్లా బీడీకార్మికులు జరుపుతున్నసమ్మె నిన్న విరమింపబడినది. ఇప్పుడు బీడీ కార్మికులకు ఇస్తున్నదానికన్నా 1000 నిజామాబాదు ఇతర తాలూకా కేంద్రాలలో 20 పైసలు గ్రామాలలో 18 పైసలు అదనముగా ఇచ్చుటకు బీడీ మర్చెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జన్వీలాల్ బీడీ కార్మికుల సంఘ అధ్యక్షులు అనంతరెడ్డి కార్యదర్శి శ్రీకాంతులు ఒక ఒప్పందాన్ని చేసుకున్నారు. జిల్లాకలెక్టరు మూడు ఈ ఒప్పందము జరిగింది జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ కె- ఆర్- రాజారెడ్డి రాజారాం ఎం.ఎల్-ఎ- ఈ సమ్మె విరమణను సాధించుటకు కృషిచేశారు.

కూడాయిల్ కొరత

నిజామాబాదులో గడచిన మూడు రోజులనుండి డీజిల్ ఆయిల్ కూడాయిల్ కొరత తీవ్రమైంది. అర్మూర్ కామారెడ్డి మొదలగు గ్రామాలకు విద్యుత్తు సరిగా సరఫరా కాక వ్యవసాయదారులకు ఇతర వినిమయ దారులకు ఇబ్బంది ఏర్పడుతున్నది.

1966-67లో700గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు, మార్చి 27

1966-67 రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు బడ్జెటు అంచనాలలో రు-2400.19 లక్షలు నిధులను వినియోగించవలసినదని 1966-67 లో రాష్ట్ర విద్యుచ్ఛక్తి స్కీములలయిం 32 కొట్లు వ్యయమవుతుందని అంచనా వేసి ఈ స్కీములకు తన వాటాగా రు. 2356 లక్షలు ఇవ్వగలదు- ప్రణాళికేతర స్కీములకై రు-47.19 లక్షలు ఖర్చు చేయగలదు-

1966-67లో రు- 200-20లక్షల అప్పు తెచ్చుకోవలసియుంటుంది- కేంద్రరాష్ట్ర శాసనసభకు ఆమోదించిన విద్యుచ్ఛక్తి బోర్డు వార్షిక నివేదికలో ఈవివరాలు కలవు-

మార్చి 1971వరకు మన రాష్ట్రానికి 1800 మెగావాట్లు విద్యుచ్ఛక్తి కావాలి- ప్రస్తుతము విద్యుచ్ఛక్తి సరఫరాలో చేయబడిన తగ్గింపు 1966-67 లో కొన్ని విద్యుచ్ఛక్తి పారిశ్రామికులు పూర్తి కానున్నందువల్ల 300 మెగావాట్లు మేరకు భర్తీ చేయబడుతుంది-

1966-67లో బోర్డు ఆదాయము రు- 2120 18 లక్షలు ఉండగలదని అంచనా. ఖర్చు గూడా ఈ మొత్తానికి ఉంటుంది. విద్యుచ్ఛక్తి టారిఫ్ రేట్లు సవరించుటకుగూడా ఉద్దేశించబడినది-

ఈనెలాఖరు అభివృద్ధి మరో రాష్ట్రములో 5489 గ్రామాలకు విద్యుచ్ఛక్తి కార్యక్రమం అభివృద్ధి- 1966-67లో 700 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వబడుతుంది-

....

పాకిస్తాన్‌కు చైనా అండదండలు

బీసాక్ బీ ప్రకటన

రావల్పిండి, మార్చి 27

పాకిస్తాన్‌పై ఎట్టి విదేశీ దురాక్రమణజరిగినా పాకిస్తాన్‌కు చైనాపూర్తి మద్దతు తుండగలదని ప్రస్తుతం పాకిస్తాన్ పరిధిలో ఉన్న చైనా అధ్యక్షులు బీసాక్ బీ ప్రకటించారు. గత శాంతి ఇస్లామాబాద్‌లో ఈనెల గౌరవార్థం పాక్ ప్రభుత్వం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ 650 మిలియన్ల చైనీయులు దురాక్రమణదారులకు వ్యతిరేకంగా పాకిస్తాన్ స్వాతంత్ర్యరక్షణకు అండదండగా ఉండగలదని ఉద్ఘాటించారు.

....

జగదల్‌పూర్ కాల్పుల విచారణకై జడ్జీ నియామకం

భోపాల్, మార్చి 27

బస్తరు జిల్లాలోని జగదల్‌పూర్‌లో గత శుక్రవారం జరిగిన కాల్పుల సంఘటనల దర్యాప్తుకు ప్రభుత్వానికి నివేదించుటకు మధ్యప్రదేశ్ హైకోర్టుజడ్జి కన్నయ్య లాల్ పాండేను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

అస్సాంలో నివసిస్తున్న పాకిస్తానీలు

షిల్లాంగ్, మార్చి 27

అస్సాం రాష్ట్రములో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ శరణార్థులు సంఖ్య ఇప్పుడు లక్షకు పైగా వున్నదని నిన్న అస్సాం శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా తెలిపారు.

వివాహములకు క్రొత్త సరుకులు
NN CLOTH MERCHANT
నిలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజార్, హైద్రాబాద్. ఫోన్: 41907



1. పోకచెట్ల మీదికి తెగులువస్తే ఆ తెగులును అరికట్టినవ్యక్తి వసైకరు.

2. పొడుగాటి పోకచెట్లపై మందులు చల్లడానికి నైపుణ్యం కావాలి.

తోటలలో మేటి

లాల్ కరంచందానీ

అనుక్షణమూ అరేబియన్ సముద్రపు అలలు స్పృశించే మహారాష్ట్రీకాన కొలాబా జిల్లావుంది దానిని తోటల జిల్లా అని అంటారు ఈ తోటలజిల్లాలో ఒకతోటల తాలూకా-ఆలీబాగు తాలూకా వుంది.

ఆలీబాగు తాలూకాలో తోట లేనిఇల్లు లేదంటే అతిశయోక్తి కాదు, ప్రతిఇంటి చుట్టూ ఒక కొబ్బరితోటగాని పోక తోటగాని వుండి తీరుతుందక్కడ.

ఇన్ని వందలాది తోటలలోమేటిగా కనబడేది రేవుదండా గ్రామములోని శ్రీ ఎ. ఆర్. వసైకరుకు చెందినది. మూడు హెక్టార్ల నాకమించిన వసైకరు తోటలోని బ్రహ్మచెట్లు పోకచెట్లు ఎత్తుగా నిలబడి గాలికి తీవిగా కదుదుతూంటే చూడడానికి హాయిగా వుండింది నాకు.

"ఇపుడింత అందంగా వున్న ఈ తోట ఒకసారి చచ్చి మళ్ళీ బ్రతికిందంటే నమ్మండి" అన్నారు శ్రీ-మాలి ఆయన ఆజిల్లా వ్యవసాయాధికారి.

కొన్నేళ్ళక్రింద పోకకాయలను కుళ్ళజేసి వాటినిరాల్చివేసే "కోశెరోగం" (కాయకుళ్లుడు తెగులు) ఈ జిల్లాలోని పోకతోట లన్నిటిని పొట్టన పెట్టుకోనారంభించింది వసైకరు తోటకూడా ఆతెగులుకు గురి అయింది. క్రమంగా ఆయన పోక దిగుబడి తగ్గిపోసాగింది. చివరకు మూడేళ్ళక్రింద ఒక పోకకాయ కూడా మిగలని పరిస్థితి ఏర్పడింది

అజిల్లాలోని తోట యజమానులందరూ ఆశలు వదలుకున్నారు.

కాని అరవైయేళ్ళ ఆశావాది వసైకరు మాత్రం ఎట్లాగయినా ఈ తెగులు భరతం పట్టవలసిందేనని కున్నారు. తన తోట చేత మళ్ళీ కాయలు కాయించాలని సంకల్పించారు.

సరిగా ఆనరికే కొలాబాజిల్లా వ్యవసాయాధికారి "కోశెరోగం" మీద "యుద్ధం" ప్రకటించారు, పోకచెట్లనీ తెగులునుండి రక్షించేందుకయే ఖర్చులో సగం సబ్సిడీ కింద ఇస్తామని ఆయన ప్రకటించారు, తాను సాంకేతికమైనసాయమంతా ఇస్తానన్నారు.

ఆసౌకర్యాలను వినియోగించుకుని తెగులుమీద దండయాత్రకు మొదటపిద్దమైన కొద్దిమందిలో వసైకరు ఒకరు కాని చాలమంది తోట యజమానులు-"ఆ ఇప్పటికే కాపు అంతానాశనమయింది దీనికి తోడు ఈ మందులకూమారులకూ మరికొంత డబ్బు తగలెయ్యడము తెలివయినపని కాదు. అదీకాక ఇది దేవుడు పెట్టినశాపమాయె దీనిని అరికట్టడం మనతరమా?" అన్నారు

కాని వాళ్ళ నమ్మకాలన్నీ ఉత్త అనుమానాలే అని త్వరలో తేలిపోయింది. ఆకాయకుళ్లుడు తెగులు దేవునిశాపంకాదని, దానిని అరికట్టవచ్చుననీ, అరికట్టి తీరాఅనీ వసైకరు తోట నిరూపించింది.

ఇదంతా బోర్డి మిశ్రణం (5:5:50) సాధించింది. ఆపడానికి నీళ్ళదమఱున్న తెగులు కొన్నిసార్లు బోర్డి మిశ్రణం చల్లేటానికి తగ్గనారంభించింది.

వసైకరు మొత్తం ఐదుసార్లు బోర్డి మిశ్రమాన్ని చల్లారు ఫలితం నేను ఆయన తోట ఆరోగ్యంతో కళకళలాడుతూంది.

వసైకరు చెప్పారు" నామూడు హెక్టర్ల తోటమీదమందు చల్లడానికి మొత్తం వేయి రూపాయలు ఖర్చయింది. అందులో అయిదువందలు మాత్రమేనాని. మిగతాని ప్రభుత్వము భరించింది"

వసైకరు ఇంకా ఇలాచెప్పారుతన ఏడు నా పోకతోట మాత్రము 12 వేల రూపాయలను ఇచ్చింది. గత రెండు సంవత్సరాలూ"కోశెరోగం మూలాన చాల ఆదాయం కోల్పోయాను నేను"

అంటే వెయ్యి రూపాయలు బోర్డి మిశ్రణంమీద ఖర్చుపెటితే వసైకరు తోట 11 వేల రూపాయల నిచ్చింది! ఈమాత్రంసత్యలిశాలతో మరో మనిషయితే తృప్తి పడి ఊర్కోనేవాడు.

కాని వసైకరు మాత్రం అట్లాంటి వ్యక్తికాదు.

తనతోట పునర్జన్మ ఎత్తిన తరువాత - దానినింకా అభివృద్ధి చేయాలనుకున్నారు వసైకర్. వ్యవసాయాధికారుల సలహా అడిగితే అతడి తోటలోని చెట్లన్నీ ముసలివయి పోతున్నందున దిగుబడి తగ్గకమానదని హెచ్చరించారు. వెంటనే వసైకర్ చిన్న పోకమొక్కలను తెచ్చినాటాడు. వారి సలహామేరకు ఆయన చెట్లుకూ చెట్లుకుగల మధ్య దూరాన్ని, 2.4 మీటర్లనుండి 1.80 మీటర్లకు తగ్గించాడు. ఇందువలన అతడు ఇదివరకు 600 చెట్లుండిన చోటులో 2250 చెట్లను నాటగలిగాడు. వ్యవసాయశాఖ మరొక విలువయిన సలహామేరకు అతడు పోకచెట్ల వరుసలమధ్య మిరియాలు, ఏలకులూ పండించడం మొదలుపెట్టాడు. ఇందు మూలముగా అతడి తోటనుండి అధికాదాయం వస్తూంది.

నేడు కోలాబాజిల్లా నలుమూలల నుండి ఎందరో రైతులు వచ్చి వసైకరు తోటను చూచి వెళ్తుంటారు, వారందరూ అనేది ఒకటే "వసైకరుగారితోట-నిజంగా మేటి "!

[ఎఫ్.ఐ.యు]

గ్రంథాలయవనరు

గోలకొండ

యాంటిగని

(గీతనాటకం)

రచన: సోఫోక్లీస్

అనువాదం:

శ్రీ ఎం. ఆర్. అప్పారావు

పు: 68 వెల: రు 8/-

ప్రతులకు: సాహిత్య అకాడమీ రవీంద్ర భవన్, న్యూఢిల్లీ - 1

లేక

88/బి, మౌంట్ రోడ్, మదరాసు - 6.

పాశ్చాత్య - పాశ్చాత్య సంస్కృతుల పరస్పర అవగాహనకుగానుయునెస్కో (సమితి విద్యా వైజ్ఞానిక సంస్థ) సహాయంతో కేంద్ర సాహిత్య అకాడమీ సుప్రసిద్ధ గ్రీకు నాటకాలను భారతీయ భాషలలోకి అనువదించేని ప్రయత్నమది. ఆ నాటకాలలో ఒకటి సోఫోక్లీస్ రచించినవాటకం "యాంటిగని"

విషాదాన్ని చిత్రించే ప్రాచీన గ్రీకు శిల్ప కళా ముఖ చిత్రంతో అందంగా ముద్రించబడిన ఈ నాటకాన్ని శ్రీ ఎం. ఆర్. అప్పారావు తెలుగులోకి అనువదించారు ప్రారంభములో "గ్రీకు నాటకం" గురించి ప్రొఫెసర్ హెచ్. డి. ఎఫ్. కిట్టో వ్రాసిన చిన్న వ్యాసానికి తెలుగు పేజీ కూడా వుంది. అనువాదం కొన్నిచోట్ల అస్పష్టతకు దారి తీసింది.

"నాటి మధ్యమన్న భేదాలుః విషాదాంత నాటకం యొక్క వస్తువుకు అనాదిగావినవస్తున్న పౌరాణికగాథలు అవికూడా అస్పష్ట చరిత్రలో అంతగా కనుపించినవి - మూలం."

"డయనీసస్ ఉత్సవాలలో ఒకభాగముగా విషాదాంత నాటకం రూపొందించబడిందన్న విషయము డయనీసస్ ఆరాధనను పెంపొందించిందని ఋజువు చేయదు".

పైనుపవాదం శాస్త్రానుగుణముగా సాగకపోవడము వల్లనే కృతకత ఏర్పడింది.

అతర్వాత శ్రీ అప్పారావుగారు గ్రీకు విషాదాంత నాటకాల గురించి తమ 'ఉపోద్ఘాతం'లో సుదీర్ఘమైనపరిచయం జూపారు. గ్రీకునాటకసాహిత్య చరిత్ర గురించి తెలుగువాళ్లకు కొంత పరిజ్ఞానాన్ని ఈ పరిచయం అందిస్తున్నది. వీరి శాస్త్రీయ వ్యవహారికమైనా కొన్నిచోట్ల అడుదాలు మరీ అధికమై పోయాయి. "డ మెటిక్ ఇరనీకి తెలుగులో "ప్రశాంతాస్థానం" అంటే స్పష్టంగా లేదు.

సత్యాత్ర గ్రీకు విషాదాంత నాటక రచయిత సోఫోక్లీస్‌రచించిన నాటకాలలో "ఈడిపస్ టిరెనస్" "యాంటిగని" అనే రెండు నాటకాలు దాదాపు ప్రపంచములోని అన్ని భాషలలోకి రూపాంతరకమై పేరు పొందాయి. ఈడిపస్ రాజు పేరును ఫ్రాయిడ్ తన మనస్తత్వ శాస్త్రవిశ్లేషణములోమనిషి జాన్యం - లైంగిక వాంఛతో కూడుకొన్న మాతృ ప్రేమకు "ఈడిపస్ కంప్లెక్స్" అని పేరుపెట్టి ఆ పేరును మరింత ప్రచారంలోకి తీసుకవచ్చాడు.

ఈడిపస్ రాజు శాపవశాత్తు తల్లినే వివాహమాడి నలుగురు పిల్లల్ని కని, తర్వాత ఘోరమైన వాస్తవాన్ని తెలుసుకోగానే తనకళ్ళను పొడుచుకొని ఆజ్ఞాతంగా మరణిస్తాడు. భార్య (తల్లి) ఆత్మహత్య చేసుకుంటుంది. ఆయన నలుగురు సంతానంలో ఇద్దరు మగవాళ్లు - ఇద్దరు ఆడపిల్లలు వుంటారు. కొడుకులలోఒకడు రాజ్యాన్ని దోచుకుని వాగ్దానం ప్రకారం తమ్ముడికి రాజ్యాధికారాన్ని ఇవ్వకపోవడం వల్ల తమ్ముడు పొరుగు రాజు సహాయముతో అన్నమీదికి దండెత్తి వస్తాడు. ఇద్దరూ ద్వంద్వ యుద్ధములో మరణిస్తారు. పెద్దవాడికి రాజలాంఛనాలతో కర్మకాండ జరుగుతుంది. అతర్వాత థీబ్జరాజ్యాధినేత క్రియాన్ చిన్నవాడి శవాన్ని అహింరంగంగా పడిలేపే ఎవరు. కర్మకాండజరవవద్దని శాసనంచేస్తాడు. ఈడిపస్ కూతుళ్ళలో పెద్ద కూతురు "యాంటిగని" ఆశాసనాన్నిధిక్కరించి తనసోదరుడికి కర్మకాండ జరుపుతుంది. క్రియాన్ ఆమెను రాజశాసనధిక్కరణ నేరానికి సజీవ సమాధి శిక్ష వేస్తాడు రాజాజ్ఞ, భగవదాజ్ఞల మధ్య జరిగే సంఘర్షణ ఈ నాటకానికి ఆధారము

పురాతన గ్రీకు నాటక రీతులలో విషాదాంత నాటకము వొంటి కాగా ఆనాటకములో బృందగానం (కోరస్) పాడేవాళ్ళు; నాయకుడు (సూత్రధారుడు) ప్రధానముగా కథను నడిపించడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తారు,

శ్రీ అప్పారావుగారు నాటకాన్ని మాత్రం వ్యావహారిక భాషలో రంగస్థలానికి అనువుగా అనువదించారు. బృందగానాలను అత్యప్రాసలో స్పష్టమైన తీరులో అందంగా తెనిగించారు.

శ్యామశర్మ

రచన: అనసూయ

పు: 170 వెల: రూ 8

ప్రతులకు: టి. యస్. అనసూయాదేవి మదనపల్లె (చిత్తూరు జిల్లా)

రెక్టార్, శ్రీ విశ్వోదయ కాలేజి (నెల్లూరు జిల్లా)

రవీంద్రనాథ్ టాగోర్ రచన "దిగార్డనర్" (తోటమాలి)ని తమ సర్వాంతంచేసుకొని, ఆకళించుకొని, స్వీయ అనుభూతులతో ఒక నూతన కావ్యాన్ని వెలువరించారు. "శ్యామశర్మ"లో శ్రీమతి అనసూయదేవి రవీంద్రుని భావుక-సౌందర్యాన్వేషణలో మునిగి తమ లలిత-సుందరమైన వచన కవిత్వంలో ప్రకృతిని తోటమాలిని భావవేగంతో చిత్రించారు.

"ఈ గులాబీపూల పరిమళమంతా
రవీంద్రునిదే
ముల్లు చురుక్కుమంటే మాత్రం
ఆ తప్పంతా నాదే"

అని వారు తమ నమ్రతను వెలిబుచ్చారు.

అఖిలభారత కాంగ్రెస్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ (పార్లమెంటుసభ్యులు) ఆకస్మిక మృతి వీరలోని అంతర్గతంగా వున్న విషాదాన్ని వెల్లువలారేని, తమ స్నేహితుడి స్మృతులలో 'తోటమాలి'ని చదువుతూ 'శ్యామశర్మ' గచనకు పూనుకొన్నారు. అయనకే ఇది అంకితంకూడా.

కావ్యం ప్రారంభంలో "కాలకల్లోలినిపై కాగితపు పడవ"లో తమనేస్తం రాజాతో స్వాతంత్ర్య సమరంలో తాము కారాగారవాసంలో వుండగా. "స్నేహాల గతిమంచి ప్రహరీగోడ కిందుగా
పాకివచ్చే చిరుగాలులవలో
నివంపిన చిన్నారి కాగితం పడవ
మోసుకతెచ్చిన స్నేహసందేశం
తడియారని, విడిపోవని అనంతర
సౌహార్దబంధం".

ఆ పడవ మునిగిపోయినా, శ్రీమతి అనసూయ తమ కనీళ్ళల్లో మరోదిట్టిక గీతం పడవను వదిలారు. అదే శోకాగీతం ఈ ప్రారంభంలోని వారి మౌలిక కవిత-ఎన్నో ఘట్టాలను స్పృశించి విధంగా మెరిపించి తళుక్కుమనిపిస్తుంది.

ఈ కావ్యాన్ని ప్రచురించిన "విశ్వోదయ సంస్థ"వారు తమ ప్రకటనలో రవీంద్రుని కవిత్వం గురించి ఒక వ్యాఖ్యానం చేశారు, తమ సంస్థను ఉత్తమ విద్యాద్వారంగా రూపొందించాలనే సంకల్పాన్ని వ్యక్తంచేశారు వీరి విశ్వోదయ ఒకవిధంగా "శాంతినికేతన్"కు ప్రతిరూపం కాగలదేమో!

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు తమ "భూమిక"లో వివరంగా ఈ కావ్య రచన, కవయిత్రి వ్యక్తిత్వం మొదలైనవాటి గురించి తమ ప్రత్యేక శైలిలో చెప్పకపోయారు.

"రవీంద్రుని మూర్తి సమగ్ర సుందరం. అది వర్తమాన మానవ కాపారంలో విరిసిన శతపత్రం".

"ఏదో సంఘటనో, ఏదో వస్తువో కవి అంతరంగాన్ని స్పృశించి, దానిని తడిపి, ఆవహించి, అతని సొంత అనుభవంగా అయిపోయి, అతని విశిష్టవాణి ద్వారా లిరిక్ అయి వెలువడుతుంది" అని శ్రీ కృష్ణశాస్త్రి లిరికల్ కవిత్వాన్ని నిరూపించారు.

ఆ తర్వాత వారే అన్నారు. "సంఘర్షలోనుంచి వికసత్వం సృష్టించాలి శ్రమ పడడానికి ఓపికలేక సంఘర్షణను అలక్ష్యంచేస్తాము; అప్పుడు సృష్టి కూడా జరగదు".

లిరికల్ పాయ్ టిలేక భావకవితాంతర్వాతి దివాళ్లా ఈ సంఘర్షణలో నించినందువల్లనే బోలు కవిత్వంగా తయారైనది.

రవీంద్రుని కవితాధారను తెలుగులోకి మలచే ప్రయత్నం ఈనాటికీ సాగుతూనేవుంది. కొందరు పాఠారణ అనువాదంతోనే తృప్తిపడితే మరికొందరు అనవసరంగా గ్రాంథిక భాషలోకిదించి రవీంద్రుని కవిత్వానికి అడ్డ ట్టలువేస్తున్నారు.

శ్రీమతి అనసూయదేవి తమ ప్రయత్నంలో మాత్రం సహజ సుందరమైన భాషలో రవీంద్రుని లలితమైన మార్మిక కవిత్వాన్ని తెలుగువాళ్ళకు అందించారు.

"కొందరు వాస్తవాల్లో కూడా స్నేహితులు, వారు నరాల్లోని నెత్తుటికి వేస్తాలు మరికొందరు".

\+ \+ \+

"మూగచెట్లలో కొమ్మలు ఊగవు, ఆకులు అల్లాడవు
నిదురించే సిపాయి ఒళ్ళో
కృపాణం గా నదికదలదు".

వన సీమలలో (నవల)

రచన: ఫెలిక్స్ జుల్తేన్

అనువాదం: శ్రీ మహీధర నళినీమోహనరావు

పు: 282 వెల: రూ 8

ప్రచురణ: అవంతి ప్రచురణలు ప్రకాశక్తి నగర్, విజయవాడ-2

సుప్రసిద్ధ ఆస్ట్రియన్ రచయిత ఫెలిక్స్ జుల్తేన్ వ్రాసిన ఈ నవల "జెంచీ"ని శ్రీ మహీధర నళినీమోహన్ రావు తెలుగు చేశారు. ఈనవల ఆంధ్ర ప్రభ వారపత్రికలో ధారావాహికముగా ప్రచురించబడిన తర్వాత పుస్తకం ఈవు పుస్తక రూపం పొందింది. "వన సీమలలో"అనే పేరులో అనువాదవలన అయినా తెలుగు సాహిత్యంలోకూడా ఒక విశిష్టమైన నవలగా నిలిచిపోతానికి ఎలాంటి సందేహంలేదు.

అరణ్యాలలో జంతువుల జీవితాలపై ఇంతముట్టుటగా వ్రాసయానికి వాత్తుకొనే నవలలు తెలుగులోలేవనే చెప్పాలి. ఆస్ట్రియన్ భాషనుండి రష్యన్ భాషలోకి. అతర్వాత తెలుగులోకి సరాసరిన దిగుమతి అయిన ఈ నవలఇతివృత్తంతోబాటుతెలుగుభాషా శైలికి ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నది సహజమైన వ్యావహారికంలో మధురమైన తెలుగుభాష శైలితో పాటు గంతులువేస్తుంది వనసీమలలోని సుందర ప్రకృతిని అప్పుడప్పుడు మనకు చూపించిన శైలిస్సు తెలుగు రచయిత ది. ఇదులోవున్న అందమైన కొమ్ముల దీను.

"అడవిలో కొమ్ములు, ఆకులమధ్య నుంచి ఎల్లాగో సందు చేసుకొని, సూర్యుడి వెలుతురు లేక నేలమీద పడుతుందేమో కానీ, అడవి తీగలతో అల్లిబిల్లిగా అల్లుకుపోయిన ఆఇంట్లో సూర్యుడు విసరంత కూడా కనపడడు."

"అడవిలోనుంచి సన్నగా ధ్వనులు వినవస్తున్నాయి. ఎప్పటిలాగేనీచుకల కిచకిచలు, వడంగివిట్టల ముక్కుపోట్లు. కాకుల బంగారు గొంతులు. రకరకాల ధ్వనులన్నీ అడవిలోఅలుముకొనిఉన్న గాఢ నిశ్శబ్దంలో అణిగి, కలిసిపోతున్నాయి. అది జాగ్రత్తగా వింటే ప్రతాణువు శబ్దమయంగా వినపడుతుంది. గుయ్యారంలాంటిఆఇంట్లో ఉక్కగా, తిక్కగా వుంటే"

లలితమైన ఈశైలికి పైబాణాలు కొంతమేర మాత్రమే కాస్తాకాలు.

తెలుగువారికి సంస్కృతంలోనుంచి వచ్చిన "వందతంత్రం" శైలీస్ భాషలోని "ఈనవు కథలు" బాగా తెలుసు. ఆ కథల్లో ఆపాత్రం జంతువులు మనుష్యుల్లా ప్రవర్తించి-ఉపదేశాలు పలిస్తాయి. ఒకరకంగా ఆజంతువులన్నీ ఉపదేశాలు నీతిని బోధించడానికే ఆ రచయితల చేతులలో పుట్టాయి.

కాని "వన సీమలలో" జంతువులు జీవకాలం, ప్రకృతి వీధేశానికైనా వెళ్ళ దవచ్చును. ఇందులోని జంతువుల జీవితాలు ఎక్కడైనా కొన్ని తేడాలతో వాతావరణం అనుసరించి ఒకతీరులో వుండవచ్చును

మహారణ్యం-ప్రకృతి యావత్తూ అందులో జీవమై తన మార్పులను ప్రవేశపెట్టి జీవితాలంపై ప్రభావాన్ని వేయడం, జంతువులు జీవకడంతోసంపర్కపుకున్న అలవాట్లు రూపొందించుకున్న నియమాలు, ఆహారంకోసం ఒక జంతువు మరో జంతువును నిలువునా చీరేయ్యడం, (మనుష్యులలో నిలువునా చీరడం వుండదు కాని జీవితాంతం ఒకర్కొకరు మెల్లిమెల్లిగా చిరుకోడం వుంది) మనిషి అడవులపైపడి వేట పరదాకోసం, జంతువులకోసం తన తుపాకిని పేల్చి వనసీమలలో భయంకర వాతావరణాన్ని సృష్టించడం, జంతువులు మనుష్యుల స్నేహం కోరుకాయి.

(కాని మనుష్యులు స్వార్థంతోసంబంధమే వాటిపోరకారు.) అయినా మనుష్యులు వాటిప్రాణాల్ని నిలువునా తీసెయ్యడం, జంతువులు "జీవిత సంగ్రహణ"లో నిలుదొక్కుకోడం.... ఇవన్నీ అలా అలా కళ్ళముందు లేళ్ళ జీవితాలపై కథలల్లి, హాటి మనస్తత్వాన్ని లోతుగా చూపి "వనసీమలలోని మరో ప్రపంచంలోకి ఈనవల మనల్ని నడుపించుకు తీసుకెడుతుంది

అందమైన "జెంచీ" పుట్టుకతో మొదలై అమ్మచెనుకన ఆడపులిగా లిచి, "ఫలిచా"ను ప్రేమించి, దాపును తప్పించుకొని చివరకి తోడిపిల్లల్ని కని గర్భిణి అైన "జెంచీ"వయస్సుతోపాటు పాఠకుడు కూడా పెరుగుతాడు.

ఎంతో ఔత్సుక్యాన్ని రేకెత్తిస్తూవుండే ఈనవలను పెద్దవాళ్ళు-ప్రతాంచించి పిల్లలు తప్పకుండా చదవాలని ఇంకా చెప్పనక్కర్లేదు

అమెరికాలో వియత్నాం యుద్ధ అనుకూల ప్రతి కూల ప్రదర్శనలు

వాషింగ్టన్. మార్చి 27

అమెరికా అధ్యక్షుని భవనము వైట్ హౌస్ ఎదుట నున్న 200 మంది వియత్నాములో అమెరికాయుద్ధాన్ని నిరసిస్తూ విన్యాసాలు జరిపారు. బాంబింగ్ ఆపండి. అమెరికన్ సైనికులని పిలిపించుకొండి, యుద్ధము కాదు ప్రేమించండి అనే నినాదాల అట్టలను వీరు ప్రదర్శించారు.

భవనానికి మరో పక్క ఈ ప్రదర్శకులకు వ్యతిరేకముగా యుద్ధానుకూలంగా నినాదాలుచేస్తూ స్వాస్తికా బ్యానర్‌తో అమెరికన్ నాజీపార్టీ వారుకూడా ప్రదర్శనము జరిపారు.

ఈరెండు వర్గాలను పోలీసులు కట్టుదిట్టముగా కాపలాకావినా నాజీ పార్టీకి చెందిన వ్యక్తి యుద్ధప్రతికూల వర్గాలవద్దనుండి వియత్‌కాంగ్ పతాకాన్ని లాక్కొని కాల్చేశాడు.

వియత్నాములో యుద్ధాన్ని నిలిపివేయాలనే ఉద్యమాన్ని నడుపుతున్న అమెరికన్ జాతీయ సమన్వయ సంఘం ఈవారాంతములో యుద్ధ ప్రతికూల ప్రదర్శనాలను ఏర్పాటు చేసింది.

విశ్వవిద్యాలయాల సవరణ చట్టానికి సవరణ బిల్లు

శాసన మండలిలో ప్రతిపాదన

హైదరాబాదు, మార్చి 27

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల సవరణ చట్టములో తీవ్రవిమర్శలకు గురయిన భాగాలను సవరిస్తూ ప్రభుత్వము నిన్న శాసనమండలిలో సవరణ బిల్లును ప్రతిపాదించింది

విద్యా విధానాల విషయంలో విశ్వవిద్యాలయాలకు సూచనలు చేయగల అధికారాన్ని ప్రభుత్వానికి ఇస్తున్న భాగాలను తొలగించారు ఈ భాగము విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని హరిస్తున్నాయని అంతర్విశ్వవిద్యాలయాల సంఘం, కేంద్ర ప్రభుత్వవిద్యామంత్రిత్వశాఖ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘం తీవ్రంగా విమర్శించాయి.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని నియామకంలో గవర్నరుకున్న హక్కును తొలగించే క్లాజు మాత్రము యథాతథంగానే ఉంచారు. ఈక్లాజుపట్ల కూడా పై సంస్థల వారు తీవ్రముగా వ్యతిరేకించారు.

అనంధ్ర కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసు పరిస్థితిని నియమితపరచే అధికారమిచ్చే క్లాజులను చట్టం నుండి తొలగించారు.

విద్యా విషయాలలో విశ్వవిద్యాలయాలకు సూచనలిచ్చే అధికారాన్ని ప్రభుత్వం వదలుకోవటాన్ని కొందరు సభ్యులు ఆమోదించారు మరికొందరు వ్యతిరేకించారు అనంధ్ర కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసు నియమిత పరచే అధికారం ప్రభుత్వం వదలుకోవటాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించారు. అన్ని కళాశాలల్లోనూ ఒకే విధమైన సర్వీసు నిబంధనలు పాటించేట్లు చూచుటకు ప్రభుత్వానికి అధికారము ఉండాలని సభ్యులు సూచించారు.

....

చైనాలో "వ్యక్తి ఆరాధన"

కొత్తవారిని ఎన్నుకోటంలో అంతరార్థం

న్యూఢిల్లీ, మార్చి 27

చైనా నాయకులు వ్యక్తి ఆరాధనకుగాను కొత్త పేర్లను పైకిలాగారు, ఛియావో యూ లూ అనే వ్యక్తికిని వీరు కొత్తగా జాతీయ వీరుడన్నారు.

ఇందులో ఆతర్యంఉంది ఇంతకు ముందు వీరులుగా పరిగనించబడినవారు కార్మిక కుటుంబాలకుచెందినవారు కావడమేకాకుండా, ప్రజలకూ ప్రజా విముక్తి సైన్యానికి ఆదర్శప్రాయులని అనుకోటమువరిగింది. పార్టీలో ఉన్నత పదవులలో వున్నవారికి ఆదర్శప్రాయునిగా ఛియావో యూ-లూను నిర్ణయించారు.

ఛియావో యూ-లూను, మరణించిన రెండేళ్ళకు ఆదర్శప్రాయునిగా సృష్టించడం జరిగింది.

ప్రముఖాధికారులు, ఇబ్బందులు చూచి భయపడరాదనీ, క్లిష్టమైన విధులు నిర్వహించడంలో పూర్తి బాధ్యత తీసుకునే ధైర్యం వారికుండాలనీ నవచైనా వార్తా సంస్థ సమకూర్చిన ఛియావో జీవితకథను బట్టి తెలుస్తుంది. ఇతరులకన్నతాము "గొప్ప వారమన్న" భావం పార్టీ కార్యకర్తలకుండరాదని కూడా అతని జీవితగాథ తెలుపుతుంది.

ఛియావో జీవితంనుండి గుణపాఠాలు నేర్చుకోవాలని ఉన్నత స్థాయి పార్టీ సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలలోని ఆయా విభాగాలు, సైనిక ప్రధాన కార్యాలయము అధికారులందరికీ ఆదేశాలు పంపాయి. పార్టీ నాయకత్వం యెడల పరిపూర్ణ శ్రద్ధాభక్తులు పెంపొందించవలయడమే, ఇందులో ఉద్దేశ్యం.

ఛియావోను ఆదర్శప్రాయునిగా ఎన్నుకోవడం హఠాత్తుగాజరగలేదు చైనా ప్రభుత్వ నిర్వహణ యంత్రాంగం జాప్యం సమస్యయెంతో తీవ్రం కావడంతో ఆ సమస్య ఏవిధంగా పరిష్కరించేందుకు పెకింగు పాలకులు పెద్ద పెట్టున ఒక ఉద్యమాన్ని ప్రారంభించవలసివచ్చింది. యీ ప్రచారము ఉద్యమము ప్రారంభించడముతో పెకింగు తనలోని లోటుపాటులను బహిరంగపరచుకుందని, చైనా వ్యవహార నిపుణులు భావిస్తున్నారు.

'గాంధి సిద్ధాంతాలను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోండి'

కార్యకర్తలకు వినోబా విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 27

జంషెడ్‌పూరులో వినోబా భావే రంపద్ద జరిగిన సర్వోదయ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వినోబా క్రింది విజ్ఞప్తి కావించారు.

"గ్రామదానోద్యమం అనుకున్నంత శీఘ్రంగా జరుగక పోవుటకు మన కార్యకర్తల అధ్యయనలోపం కూడా ఒక ముఖ్య కారణం" గ్రామదానోద్యమాన్ని గురించి మన కార్యకర్తలు క్షుణ్ణంగా తెలుసుకొనుటకు ప్రయత్నించడం లేదు.

మన సర్వోదయ సాహిత్యప్రచారకులు ముందు సర్వోదయ గ్రంథాలను చదవడం అవసరం. పోటులు వాళ్ళను చూడండి. రకరకాల తినుబండారాలు తయారుచేసి వచ్చిన వారికి డబ్బులు తీసుకొని అందజేస్తూ ఉంటారు. వారు మాత్రం ఆ పదార్థాల్ని తినరు. శమకోసం విడిగా వంట తయారు చేయించుకుంటారు. అదే విధంగా మనసాహిత్య ప్రచారకులు కూడా ఇతరులకు సాహిత్యం అందజేస్తామే కాని మేము మాత్రం ఆసాహిత్యాన్ని చదవడం అనే స్థితికి రాకూడదు. ఇతరులకు గ్రంథాలను అందజేసేముందు మీరు కూడా అందుకోండి, తీర్థం చేసుకోండి. ఆ తర్వాతనే ఆయా గ్రంథ విశేషాలను ప్రజలకు తెలియజేయండి. అంతేకాని ఇదిగో ఇది వినోబా గ్రంథం, ఇది కాపూజీ గ్రంథం, ఇది తులసీకృతి అంటూ అమ్మకం చేయక ఆయా గ్రంథాలలోని విశేషాలను తెలియజెప్పి మరీఅమ్మకం సాగించండి. లేకపోతే మీరు కూడ పోటులు వాళ్ళస్థాయికి దిగుతారు.

హిందూ ముస్లిం ఐక్యతకోసం నేను రూపొందించిన ఖురాన్ అను గ్రంథము రచించాను, చాలామంది పండితులంతా కలసి సంవత్సరాల కొలది కృషిచేస్తేగాని వెలువడని లేని గ్రంథం మీఒక్క చేతిమీదుగా లభించింది. హిందూ ముస్లిం ఐక్యతకు ఇదిమంచి పుస్తకం అని మౌలానా మదీనాతో అన్నారు. మనదేశంలో గాంధీ కార్యక్రమములో "ఓ లేక 80 వేలమంది దాకా కార్యకర్తలు నిమగ్నులై పనిచేస్తున్నా - వారిలోఎంతమంది పై గ్రంథాన్ని చదివారో తెలియదు. ఈవిధంగా సిద్ధాంతాలను అవగాహనచేసుకొనే విషయంలో కాస్తాసంరంభిస్తూఉంటే ఏవేవి ఆయ ప్రదంగా కనసాగదు అందువల్ల గాంధీ కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలు ముందుగా గాంధీ సిద్ధాంతాలను క్షుణ్ణముగా చదివి అర్థంచేసుకొనేలా చేయడం మన కర్తవ్యం. సిద్ధాంత సంబంధమయిన పరిపుష్టి అత్యవసరం. అందుకు అంతా ప్రయత్నించండి". --

ముషీరాబాదు గంగపుత్రి సంఘం ఎన్నికలు

హైదరాబాదు, మార్చి 27

నగర గంగపుత్ర సంఘం అధ్యక్షులగు శ్రీ జి. యస్. లక్ష్మణ్ అధ్యక్షతలో ముషీరాబాదు గంగపుత్ర సంఘం వార్షిక ఎన్నికలు జరిగినవి: ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ పి. స్వామి ఎం.సి, ఉపాధ్యక్షులుగా శ్రీ జి బాబురావు, కోశాధికారిగా శ్రీ సి. దానయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. యాదగిరి, సహాయ కార్యదర్శిగా శ్రీ టి. అదియ్యమరియు ప్రచారకార్యదర్శులుగా శ్రీ టి. వెంటయ్య, శ్రీ జి. అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈసంఘ అనుబంధసంస్థయగు గంగపుత్ర ధన సహకార సంఘమునకు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ స్వామి గారి ప్రతినిధివర్గంలోనే ఉపాధ్యక్షులుగా శ్రీ జి. యం. సత్యనారాయణ, ఉపకోశాధిపతిగా శ్రీ ఎం. సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా శ్రీ పి. సత్తయ్య మరియు ప్రచార కార్యదర్శులుగా శ్రీ జి. ఎల్లయ్య, శ్రీ కె. మైసయ్య ఏకగ్రీవంగా గంగపుత్ర ధన సహకార సంఘములకు ఎన్నికైనారు,

పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో హరిజన్ సభ్యుడు

ఢిల్లీ, మార్చి 27 (యు. పి. యస్.)

హరిజనాభివృద్ధి ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ ఉద్యోగాలలో హరిజనులకు న్యాయము చేకూర్చుటానికిగాను పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో హరిజన సభ్యులొకరిని నియమించటానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

12వ సంయుక్త వారం

సంగీతం ఎస్. రాజేశ్వరరావు

రా॥ ఎన్. టి. రామారావు, భానుమతి, గుమ్మడి, అంజలీదేవి, జమున, శాంతారావు, హరనాథ్, కాసంబ్రి, బాలయ్య, ఎల్. విజయ, లక్ష్మి, సత్యనారాయణ రెడ్డి, ముక్కామల.

స్వాతి అ. ఇ.
హైదరాబాద్ నిజాం దరాబాద్
రోజూ 3 ఆటలు. 2-15, 6-00, 9-30

13వ సంయుక్త వారం

రీడల్ - హైదరాబాద్
ఆటలు: 6-00, 9-30

రాహుల్ - ముషీరాబాద్
ఆటలు: 5-45, 9-30
ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

7వ సంయుక్త వారం

ప్రతిభాసంపదకర మైన సంగీతంగలచిత్రం

దర్శకుడు:
ఏ రాత్ ఫిర్ న ఆయేగి
(వయోజనులకు మాత్రమే)
రా॥ సుజీతరాజ్, పద్మినీకొల్హాపురి, శశికపూర్, ముంతాజ్, సుధుమతి, హెలెన్.
దర్శకత్వం: బిమల్ సంగీతం: ఒ.పి. నయ్యర్

జమ్‌బుడ్ మహల్
(వర్ణరంగుమద్దు) హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
మరియు
మోహన్ నిజామాబాద్ మార్కండేయ వరంగల్
మెజిస్టిక్ - జాల్నా
తదుపరి మార్పు:
హనుమాన్ - రాజమండ్రి
-జగత్ పిక్చర్స్ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి
చాముండి పిక్చర్స్ సమర్పించు:
భక్త కనకదాసు
శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం
(తెలుగు)
భారతాభ్యుదయ మహిమతో పొందిన చిత్రం.
రా॥ కృష్ణకుమారి, రాజకుమార్, ఉదయకుమార్, రీటా.
నిర్మాత: డి. సదానందం దర్శకత్వం: వై. ఆర్. స్వామి సంగీతం: యం. రంగారావు
కమల్ - హైదరాబాద్ **మినర్వా** - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-30, 9-30
-శ్రీ శ్రీనివాస ఫిలిమ్ రిలీజ్



హైదరాబాద్-ఎ

మంగళవారం మార్చి 29

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సందేశాతరం, వార్తల సమీక్ష, 6-40 అం॥వా. 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి రిలే) 6-55 మా కిష్టమైన పాట, 7-00 తె॥వా. 7-15 ప్రాంతీయ (విజయవాడ నుండి రిలే) 7-30 గానసుధ 7-45 ఎస్. ఎ. మహబూబ్ కలర్: ఖయాల్, 8-00 అం॥వా. 8-15 సంకీర్తనము 8-20 విజయవాడ వలె, 9-00 బాలావరణ మాధవ, ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-30 అం॥వా. 1-40 హిం॥వా. 1-50 తె॥వా. 2-00 బాలావరణ సూచన. 2-01 సగం సంగీత, 2-10 ఉ॥వా. 2-20 అమీర్ ఖాన్, 3-30 ప్రసార సమాప్తి.

సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె, 6-00 అం॥వా. 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 వస్తుశాంతం, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె॥వా. 7-15 దీక్ష, (విజయవాడ నుండి రిలే), 7-35 ముఖ్య ప్రకటనలు, 7-30 రేడియో వార్తావాహిని. 7-45 పరకట్నాలు సంగీతం, 7-55 విరామ సంగీతము. 8-00 మీరుకోరిన పాటలు, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 ఎస్ ఎ. కుమార్ కలర్: ఖయాల్, 8-50 పార్లమెంటులో, 8-55 వస్తుశాంతం. 9-00 అం॥వా. 9-15 ఉ॥వా. 9-30 రేడియో నాటక సప్తాహము (విజయవాడ నుండి రిలే), 10-30 అం॥వా. 10-35 బాలావరణ మాధవ, చేటి భాగవత, అవగుణము, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ ప్రతము)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 7-45 ప్రసారసమాప్తి.

